క్లుప్తంగా

నియామకం

ఖమ్మంఅర్బన్: జిల్లా రియల్టర్ల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాటేపల్లి జనార్దన్‌ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు నియమించారు. శుక్రవారం నగరంలోని బల్లేపల్లి వద్ద ఒక హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన్ను ఎన్నుకుని సన్మానించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిరాజు, కార్యదర్శులు కోట వెంకటరెడ్డి, అన్నం వీరప్రసాద్, జిల్లా నాయకులు బుర్ర సురేష్‌బాబు, ఎస్‌కె. అన్వర్‌పాషా, కె.కైలాష్, పఠాన్ జానీ, పామర్తి నాగేశ్వరరావు, మదార్, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

8న ఇసుక వేలం

రఘునాథపాలెం: అక్రమంగా తరలిస్తుండగా వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ఇసుకను ఈనెల 8న వేలం వేయనున్నట్లు రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్‌బెన్నీ తెలిపారు. మైనింగ్ అధికారులు స్వాధీనం చేసుకున్న 57.5 మెట్రిక్ టన్నుల ఇసుక వేలంలో పాల్గొనే వారు 8న ఉదయం 11 గంటలకల్లా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

9న ఆలయ దుకాణాలు..

కూసుమంచి: కూసుమంచిలోని శివాలయం (గణపేశ్వరాలయం)లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో పలు దుకాణాల ఏర్పాటుకు ఈనెల 9న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ కాముని శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తి గల పాటదారులు వేలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన మాజీ జెడ్పీటీసీ

కామేపల్లి: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను కామేపల్లి మాజీ జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

కామేపల్లి: ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాదావత్ శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరారు.

భూమి వితరణ



పత్రాలు అందిస్తున్న తండావాసులు

తిరుమలాయపాలెం: మండలంలోని మేకల తండా గ్రామ పంచాయతీ నూతన కార్యాలయానికి అవసరమైన మూడు కుంటల భూమిని గ్రామానికి చెందిన బానోత్ వీరు, పాండు, మంగు, పూర్ణచందర్, సూర్యా, శారద, చిన్నలు వితరణగా అందజేశారు. ఈ మేరకు అగ్రిమెంట్ కాగితాన్ని పంచాయతీ కార్యదర్శి మండల రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ భద్రు, మంగు, బాపు, బానోత్ లచ్చిరాం, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్, వైఎస్సార్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డివిజన్‌కు కేటాయించిన నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	3
వంకాయ	28		20
బెండకాయ	44	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	50	తోటకూర	3
దొండ	58		20
పొట్లకాయ	50	గోంగూర	4
చిక్కుడు	58		20
గోరుచిక్కుడు	54	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		40
చామగడ్డ	38	పుదీన	1
క్యారెట్	44		25
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

దార్శనికురాలు సావిత్రిబాయి పూలే

మహిళా అభ్యున్నతికి పాటుపడిన దార్శనికురాలు, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమెకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: సుబ్లేడు జిల్లా పరిషత్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఖమ్మంరూరల్: మంగళగూడెం ఉన్నత పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఖమ్మం సహకారనగర్: పీఆర్‌టీయూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సన్మానిస్తున్న దృశ్యం



రఘునాథపాలెం: గణేశ్వరం పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఖమ్మం మామిళ్లగూడెం: వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో..



నేలకొండపల్లిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం సహకారనగర్: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో..



ఖమ్మం సహకారనగర్: డైట్ కళాశాలలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం



ఖమ్మం మామిళ్లగూడెం: గిరిజన బాలికల వసతి గృహంలో..

అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలి



ధ్వంసమైన కల్వర్టును పరిశీలిస్తున్న మేయర్

ఖమ్మంమయూరిసెంటర్: అభివృద్ధిలో భాగంగా మంజూరైన సీసీ డ్రెయినేజీ, కల్వర్టు పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ సూచించారు. శుక్రవారం 43వ డివిజన్‌లో ఆమె పర్యటించి ధ్వంసమైన కల్వర్టు తదితర పనులను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అత్యవసర పనులను త్వరగా చేపట్టాలన్నారు. ఈమేరకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ బీజీ క్లైమేట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కటుకూరి సతీష్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు తేనేటి విందు..

నూతన సంవత్సరం సందర్భంగా మేయర్ నీరజ కేక్ కట్ చేసి కేఎంసీ ఉద్యోగులు, సిబ్బందికి శుక్రవారం తేనేటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా, మేనేజర్ విజయానంద్, ఆర్‌ఓ జి.శ్రీనివాసరావు, ఏఓ శివలింగం, డీఈఈలు మాధవి, ధరణికుమార్, శ్రీనివాస్, శానిటేషన్ సూపర్‌వైజర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం..

తిరుమలాయపాలెం: యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడాల్లో పాల్గొనడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు క్రీడానైపుణ్యం పెరుగుతుందని ఎస్‌ఐ కూచిపూడి జగదీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చోడు గ్రామంలో మండల స్థాయి బీపీఎల్–3 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తొలుత క్రీడల నిర్వహణకు ముందుకు వచ్చిన యూత్‌సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, న్యాయవాది రామసహాయం అరవిందరెడ్డి, గ్రామ పెద్దలు మల్లయ్య, తిమ్మిడి హనుమంతరావు, టోర్నీ నిర్వాహకులు రవీందర్, వీరబాబు, రంజిత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ ఒలంపియాడ్‌లో చేగొమ్మ విద్యార్థుల ప్రతిభ

కూసుమంచి: ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యాన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయిలో శుక్రవారం నిర్వహించిన ఇంగ్లిష్ ఒలంపియాడ్, వక్తృత్వ పోటీల్లో చేగొమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంగ్లిష్ భాషా నైపుణ్య రాత పరీక్షలో పాఠశాలకు చెందిన కె.స్నేహ, బి.గోపి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా.. వృకృత్వ పోటీల్లో ఎం.అక్షర తృతీయ స్థానంలో నిలిచింది. ఈమేరకు విద్యార్థులతో పాటు ఇంగ్లిష్ టీచర్ బానోత్ అమృనాయక్‌ను ఎంఈఓ రాయల వీరస్వామి, హెచ్‌ఎం రాధాకృష్ణ అభినందించారు.

అబాకస్‌లో 'హార్వెస్ట్' విద్యార్థుల సత్తా



ప్రతిభ చూపిన విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మంసహకారనగర్: గత నెల 14న న్యూఢిల్లీలో జరిగిన యూసీమాస్ అబాకస్ అంతర్జాతీయ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. నూర్‌దీప్ నందన్‌రెడ్డి, ప్రతీక్‌లు మొదటి, రెండో రన్నరప్‌లుగా నిలవగా.. మిగిలిన 15 మంది విద్యార్థులు వివిధ కేటగిరీల్లో తృతీయ రన్నరప్‌లుగా నిలిచారన్నారు. ఈమేరకు విద్యార్థులను కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి అభినందించారు.

'బేబిమూన్'లో అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ, పక్కన యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని బేబిమూన్ పాఠశాలలో సైబర్ నేరాల నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సైబర్ క్రైం ఎస్‌ఐ విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా, మొబైల్‌లో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయొద్దన్నారు. సైబర్ కేసుల నమోదు, న్యాయ సలహాలకు 1930ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'బ్లూమింగ్ మైండ్స్'లో ఆకుపచ్చ వర్ణ వేడుకలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో శుక్రవారం పచ్చదనాన్ని వర్ణించేలా ఆకుపచ్చ వర్ణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు విద్యార్థులు ఆకుపచ్చ వర్ణపు దుస్తులు ధరించి, తరగతి గదులను ఆకుపచ్చ వస్తువులతో అలంకరించారు. అనంతరం పచ్చదనం ప్రాముఖ్యత తెలిపేలా పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌లు వివరించారు.

'నిర్మల్ హృదయ్' విద్యార్థికి అభినందనలు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సీఎం కప్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని నిర్మల్ హృదయ్ పాఠశాల కరస్పాండెంట్ వంగా సాంబశివారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థి షేక్.అస్మారుహీనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వి.సుధాకర్‌రెడ్డి, హెచ్‌ఎం పద్మజ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

వినతులు

● భూమి పత్రాలు ఇవ్వాలి..



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రఘునాథపాలెం: రఘునాథపాలెంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో గతంలో కేటాయించిన ప్రభుత్వ భూమిలో మందిర నిర్మాణానికి అవసరమైన పత్రాలు అందించాలని కోరుతూ గిరిజన(లంబాడీ) నాయకులు శుక్రవారం తహసీల్దార్ విల్సన్‌బెన్నీకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల లంబాడీ నాయకులు బాదావత్ నంద్యా, అంగోతు జగ్య, మాలోత్ రాము, భూక్యా రాంబాబు, బోడ ఉపేందర్, ధరావత్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

● ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలి..



ఏడీకి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు సెంటర్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, ఎస్సీ కాలనీలో ఉన్న 11 కేవీ లైన్ మార్చాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం కూసుమంచి ఏడీ కోక్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. దీంతో సమస్యల పరిష్కారానికి బచ్చోడు ఏఈ మహేష్‌ని ఆదేశించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఇటీవల గ్రామానికి వచ్చిన మంత్రి పొంగులేటికి కూడా విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆమంచి దయాకర్, జక్కుల యాదగిరి, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మిరప క్షేత్ర ప్రదర్శన

కామేపల్లి: మండలంలోని టేకులతండాకు చెందిన లకావత్ బాష్‌సింగ్ మిరప తోటలో శుక్రవారం రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్ అగ్రి కంపెనీ టీఎస్ఎండీ సుబ్బరాజు మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాల ఎంపికతోనే అధిక దిగుబడి పొందవచ్చన్నారు. తమ కంపెనీ విత్తనాల సాగుతో దిగుబడితో పాటు తెగుళ్లు, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కొమ్మినేని నవీన్ కుమార్, రవీందర్, బాలబోయిన వేలాద్రి, రైతులు భూక్యా నంద, బాబూలాల్, లకావత్ సురేశ్, లక్ష్మణ్, రాందాస్ పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' సర్వే పరిశీలన

కూసుమంచి: మండలంలోని మునిగేపల్లి, లోక్యాతండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే కొనసాగుతుండగా.. శుక్రవారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి సూపర్ చెక్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పలు ఇళ్లను సందర్శించి సర్వే వివరాలపై ఆరా తీశారు. ప్రతీ ఇంటిని సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగమణి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు

ఖమ్మంసహకారనగర్/ఖమ్మంరూరల్: రేషన్ డీలర్ల సంఘం నేతలు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం వేర్వేరుగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానిమియా, డివిజన్ అధ్యక్షుడు వెంకట్‌నారాయణ, గ్రానైట్ అసోసియేషన్ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.జానీపాషా, కోశాధికారి మారబోయిన నవీన్‌కుమార్, ఈసీ సభ్యులు శ్రీకాంత్, ఢిల్లీ దిలీప్‌కుమార్, వెంపటి వెంకటేశ్వర్లు, నాగమల్లేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

రఘునాథపాలెం: శ్రీబాలాజీ ఎస్టేట్స్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి, కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, మార్కెటింగ్ డైరెక్టర్లు తాజుద్దీన్, శ్రీశైలం, గాలి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, జానీపాషా, తదితరులు పాల్గొన్నారు.



బాలాజీ ఎస్టేట్స్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

కూసుమంచి/ఖమ్మంరూరల్: కూసుమంచి మండలంలో శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లోక్యాతండా, కోక్యాతండా, లింగారం తండా గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేయడంతో పాటు కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తారన్నారు. అనంతరం ధర్మాతండా క్రాస్‌రోడ్ వద్ద జరిగే ప్రైవేట్ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఖమ్మంరూరల్ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో గల తరుణీహట్‌లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన టీస్టాల్‌ను నేడు మంత్రి ప్రారంభించనున్నట్లు చెప్పారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ..



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, తదితరులు



పెన్షనర్ల సంఘం డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

● పీఆర్‌టీయూ క్యాలెండర్లు..

తిరుమలాయపాలెం: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్లను శుక్రవారం తిరుమలాయపాలెంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయకుమారి పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుక్క భిక్షం, నాగేశ్వరరావు, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు వి.భిక్షం, ఎడ్లపల్లి నాగేశ్వరరావు, హమీద్, హుస్సేన్, నగేష్, సీతారెడ్డి, వసంతరావు, కోటేశ్వరరావు, సుల్తానా, అనిత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం డైరీ, క్యాలెండర్లు..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం క్యాలెండర్లు, డైరీలను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అర్విణి రాజేంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొంతమంది పెన్షనర్లు మెడికల్ రీయింబర్స్‌మెంట్ తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపీ నర్సింగరావు, కార్యదర్శి యాదయ్య, ట్రెజరీ డీడీ నర్సింహం, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య, నాయకులు రవికుమార్, కృష్ణమూర్తి, కనపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసమే మతోన్మాద ఉపన్యాసాలు



సమావేశంలో మాట్లాడుతున్న మోహమ్మద్ సలాం

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ దాన్ని అనుబంధ సంఘాలు ఒక ప్రణాళిక ప్రకారంగా అధికారం కోసం దేశాన్ని అగ్నిగుండంగా మార్చుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఖమ్మం 2 టౌన్ ఏరియా ఎస్‌ఎస్‌టీ రోడ్డులో శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన చిన్నతరహా వ్యాపారస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మతోన్మాదన్ని పోషిస్తూ రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేయడం, రాష్ట్రంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓ రకంగా, ఎన్నికలు లేనిచోట మరోరకంగా మతం రంగు పూస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఈనేపథ్యాన ముస్లిం మైనారిటీలను ఇబ్బందులకు గురిచేస్తూ దాడులు చేస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా మైనారిటీలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే చిన్న తరహా వ్యాపారస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, త్రీటౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్, బీసీ సంఘం నాయకుడు జ్వాల నర్సింహారావు, శ్రీనివాస్, ఎండీ రెహమాన్, రాజు, లాలు తదితరులు పాల్గొన్నారు.


జనాభా ప్రాతిపదికగా ప్రాతినిధ్యం కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

ఖమ్మంఅర్బన్: బీసీ కులాల్లో అధిక జనాభా కలిగిన యాదవులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని ఆపై నిర్లక్ష్యం చేస్తున్నారని, జనాభా ప్రాతిపదికగా చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షుడు మేకల మల్లిబాబు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఒక కన్వెన్షన్ హాల్‌లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ సత్తా చూపాలని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు, జిల్లా స్థాయి పదవులను ప్రకటించాలన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేయాలని, ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన సంఘం నాయకులు మచ్చా శ్రీనివాస్, చిత్తారు సింహాద్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి, వృత్తి నైపుణ్య తరగతులు ప్రారంభం



శిక్షణను ప్రారంభించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని లయన్స్ భవనంలో యువతకు స్వయం ఉపాధి, వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ మొదలైంది. శిక్షణ తరగతులను లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గట్టమనేని బాబూరావు ప్రారంభించారు. అలాగే, కుట్టుమిషన్ల శిక్షణకు 10 మిషన్లను డాక్టర్ ఏ.నమ్రతారెడ్డి అందజేశారు. ఈ కేంద్రంలో మహిళలకు కుట్టుశిక్షణ ఇవ్వనుండగా, బి.సైదారావు కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డితో పాటు రాజిరెడ్డి, డాక్టర్ ఏ.రాఘవరెడ్డి, మోతుకూరి మురళీధర్‌రావు, డాక్టర్ బి.శ్రీనివాసరావు, గెల్లా శ్రీరాం, డాక్టర్ డీపీసీ.రావు, కె.విశ్వేశ్వరరావు, దుర్గానాగేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకయ్య, పెసర ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెట్లు నరికినందుకు రూ.4,878 జరిమానా

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెం రెవెన్యూ పరిధిలో చెట్లు నరికిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించారు. ఇరిగేషన్ కాల్వ – పవర్ ప్లాంట్‌కు అనుకుని ఉన్న పొలంలో ఉపేందర్ 1.50టన్నుల కలప కలిగిన మూడు చెట్లను అనుమతి లేకుండా నరికివేయించాడు. ఈవిషయమై అందిన ఫిర్యాదుతో అటవీ శాఖ బీట్ ఆఫీసర్ కె.నర్సింహారావు శుక్రవారం విచారణ చేపట్టి ఆయనకు రూ.4,878 జరిమానా విధించారు.